అది ఆ వూరంతకూ ఓ అతిపెద్ద పాత బంగాళా. పూర్వం డచ్చివారు వూరికి సుదూరంగా కట్టుకొన్నా, వూరు పెరుగుతూ బంగాళా వరకు వచ్చి, ఆగకుండా యింకా ముందుకు పోవటం తోటే ఆ బంగాళా వూరి మధ్యలోకి వచ్చేసింది.

కట్టి చాలకాలమయి పోవటం వల్ల, వయసుమళ్ళిన ముదుసలిలా, మానం పోయిన మానినిలా, పరువుపోయిన పురుషుడిలా, పదవిపోయిన మంత్రిలా, నిస్సహాయంగా, నిర్జీవంగా కళాకాంతులు లేకుండా వుంది ఆ బంగళా.

డచ్చివారు వదలిన ఆ బంగాళాలో, ఇంగ్లీషు వాడు వదలి వెళ్ళిన న్యాయచట్టాలని అమలు పర్చడానికి ఓ పెద్ద కోర్టు పెట్టారు. అందులో కోర్టు పెట్టడం పెట్టారుగానీ బంగళాను పెంచలేకపోయారు.

అందుకని వరండాల్లో కూడ గదులు కట్టి అది ఓ పిచికల గూడు (పిజన్‌హోల్)లా తయారు చేశారు. దాన్ని చూడగానే ఒళ్ళు జలదరిస్తుంది. అందులోకి రోజూ వందలాది కక్షిదార్లు — ప్లీడర్లూ – గుమాస్తాలూ –సాక్షులూ – పోలీసులూ – వగయిరా వచ్చి పోతుంటారు.




సి. నరసింహాచార్యులు

# ఈ శిక్ష ఎవరికి

కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి

రూ.500/– పొందిన కథ



అక్కడకు వచ్చే వాడెవ్వడూ నిజం చెప్పడు. అబద్ధాలు — చేతనయితే పచ్చి అబద్ధాలూ చెప్తారు. అంతపచ్చి అబద్ధాలలో కొద్దిపాటి నిజమేదైనా వుందా అని ఒకే ఒక వ్యక్తి ఓపిగ్గా తంటాలు పడుతుంటాడు. ఆయనే ఆ కోర్టును నడిపించే జడ్జిగారు. పగలు ఎంత హడావిడిగా వుంటుందో రాత్రి అంత నిర్జనంగా వుంటుందా కోర్టు.

అస్సలు మానవుడు పోకూడనివీ చూడకూడనివీ రెండే రెండు. ఆసుపత్రి — కోర్టు. ఆ అవసరం కలిగితే వాడి పాపం పండినట్టే. ఆ రోజుకూడా మామూలుగానే కోర్టు గడియారం కదులుతోంది. జనం వస్తున్నారు. నిర్జనంగా వున్న ఆ ఆవరణ జీవం పుంజుకుంటోంది. పక్కనున్న బార్‌లో (మామూలు బార్ అనుకునేరు. అది ప్లీడర్ల విశ్రాంతిశాల) ప్లీడర్లు నల్లకోట్లూ, గౌన్లూ వేసుకుంటున్నారు.

అక్కడ రకరకాల వ్యక్తులూ — మనస్తత్వాలు. ప్రజలను దోచి బ్రతకాలనుకునే దొంగలూ దోపిడీదార్లు: వాళ్ళను ఇండైరెక్టుగా దోచుకునే ప్లీడర్లు. వాళ్ళ పాపంలో భాగం కోసం గోతికాడ నక్కల్లా వుండే గుమాస్తాలు. నెత్తుటికూడు నెత్తురు పంపకాలు. దేశంలోని అన్యాయాలూ అక్రమాలూ— దోపిడీలూ — దొంగతనాలుపై సొమ్ము చేసుకునే వాళ్ళని దోచుకునే చోటు. అందుకోసం వేలకువేలు పెట్టి కొన్న పుస్తకాలు. ఎక్కువచదివి జీర్ణించుకున్న వాడే పెద్ద ప్లీడరు. ఇక్కడ కావలసింది 'అప్లయిడ్ లా'!

గడియారం పదకొండుగంటలు కొట్టింది. కోర్టులోంచి 'పబ్లిక్ కోర్ట్' అనే గావుకేక తర్వాత కుర్చీలు బెంచీలూ తోసిన చప్పుళ్ళు. కైలాసగిరిలాంటి ఎత్తైన చెక్క అరుగుపై ఓ సింహాసనం అందుపై మూడు బొమ్మ సింహాలు. అవి అశోక చక్రవర్తి నుంచి మనకు సంక్రమించాయట. ఆ కుర్చీలో నల్లటి గౌనూ, కోటూ వేసుకున్న తెల్లటి పండు జుట్టు జడ్జిగారు. ఆయన చుట్టూ నెత్తురు తాగిన పులినోరులాంటి ఎర్రటి గుడ్డ కర్టెన్. ఆయన కిందగా ఓ గుమస్తా. అతని పక్కగా ఎర్రటి దవాళా, కుచ్చుల టోపీ వేసుకున్న బిళ్ళ బంట్రోతు. వీళ్ళందరికి ఎదురుగా గుర్రం నాడా ఆకారంలో ఓ పెద్ద బల్ల. చుట్టూ కుర్చీలు. బల్లపై రికార్డులు. కుర్చీల్లో ప్లీడర్లు. వాళ్ళకి ఎదురుగా చెక్కలతో కట్టి వికృతంగా వున్న ముద్దాయిల బోను. ఆ బోనులో బెంచీలు. అందులో ముద్దాయిలు అనబడే వ్యక్తులు తమ అదృష్ట దురదృష్టాల్ని తలచుకుంటూ కూర్చుంటారు.

అది ఓ సెషన్సు కోర్టు — మనుష్యులకు జీవిత ఖైదు ఉరిశిక్షలు వేయాల్సిన కేసులే అక్కడ విచారణ చేస్తారు. చిన్నకేసుల జోలికిపోరు.

ఆ కోర్టు జడ్జీగారు ఆ కోర్టుకు కొత్తగా బదిలీ అయివచ్చారు. వారికి కేసులూ — ప్లీడర్లూ — పార్టీలూ — అంతా కొత్త. అందుకే కేసులు సింపడంలో ఆలస్యం జరుగుతోంది. పిలిచిన ప్రతీ కేసునీ క్షుణ్ణంగా చూసుకొని వాయిదాలు వేస్తున్నారు. ఆ రోజుకు ఆఖరి కేసు పిలిచారు — సెషన్సుకేసు నలభైనాలుగూ ఆఫ్ ఎనభైనాలుగు—

"ముద్దాయిలు వచ్చారా—" జడ్జిగారు అడిగారు.

"యస్ సర్..." బెంచి గుమాస్తా సమాధానం.

"ఏమిటీ ఈ కేసు..."

"సెక్షన్ మూడువందల డెభ్భైఆరూ, ఐ.పి.సి రేప్ కేస్" బెంచి గుమస్తా చిన్నగా చెప్పాడు.

"అన్నట్టు ఈ మధ్యనే చట్టం సవరించబడింది కదూ, ఈ కేసులన్నీ చాంబర్‌లోనే చేయమని" చట్టాన్ని జ్ఞాపకం తెచ్చుకుంటూ గొణిగారు జడ్జీగారు.

"యస్ సర్" ప్రాసిక్యూటర్ వినయంగా చెప్పాడు.

జడ్జీగారు ఓ నిముషం మౌనంగా వుండిపోయారు.

"అసలు ఈ కేసు వివరాలు కాస్త చెప్పండి. అఫ్‌కోర్సు ముద్దాయిలు, సాక్షుల పేర్లు చెప్పకుండా వారి నెంబర్లతో రిఫర్ చేయండి" జడ్జీగారు పి.పిగారిని అడిగారు.

పి.పి నుంచుని రికార్డు విప్పి, గౌను సర్దుకొని గొంతుక సవరించుకొన్నారు.

"యువరానర్! గత జనవరి పండగ రోజుల్లో మొదటిసాక్షి చుట్టాలింటికి ఈ వూరు వచ్చింది. అప్పుడు పక్క ఇళ్ళలో వున్న ఈ ముద్దాయిలతో పరిచయం ఏర్పడింది. పరిచయం స్నేహంగా మారింది. స్నేహంతో చనువు ఎక్కువయింది. అందరూ సినిమాకు వెళ్ళివచ్చారు. పండగరోజు వుదయం అందరూ పండగ హడావిడిలో వున్నారు. వీళ్ళు అందరూ దగ్గరలో వున్న మ్యాలుపాకలోకి వెళ్ళారు. ఇంతలో పాకలోంచి గొడవా కలకలం వినవచ్చింది. మొదటిసాక్షి అయిన ఆ అమ్మాయి కేకలు విన్పించాయి. వెంటనే రెండవ సాక్షి పరుగెత్తుకుంటూ అక్కడికి వెళ్ళింది. పాక తలుపులు వేసివున్నాయ్. కిటికీలోంచి చూసింది కనపడింది. ఓ ఘోరమయిన దృశ్యం—

మొదటిసాక్షి ఆ అమ్మాయి నేలమీద వెల్లకిల్లా పడివుంది. ఆమె బట్టలు మెడవరకు నెట్టబడ్డాయి. ఒకటవ ముద్దాయి ఆమెపై దిగంబరంగా కూర్చున్నాడు. రెండూ మూడూ ముద్దాయిలు ఆమె కాళ్ళు పట్టుకున్నారు. నాల్గవ ముద్దాయి ఆమె చేతులు కదలకుండా వెనక్కి విరిచిపట్టుకున్నాడు. ఆ అమ్మాయి నిస్సహాయంగా తలాడిస్తూ మూల్గుతోంది"

పిపీగారు ఎఫెక్టు కోసం ఒక్కక్షణం ఆగారు. జడ్జీగారి ఒళ్ళు జలదరించింది.

పిపీగారు మొదలు పెట్టారు.

"రెండవసాక్షి అరచి కేకలు పెట్టింది. మూడు నుంచి ఆరుసాక్షులు వచ్చి తలుపులు పగులగొట్టి ముద్దాయిలను పారిపోకుండా పట్టుకున్నారు. అంతలో గ్రామస్తులు పోగయ్యారు. గ్రామ మునసబు రిపోర్టు పంపితే పోలీసులు వచ్చి ముద్దాయిలను అరెస్టుచేసి, మొదటిసాక్షి అయిన ఆ అమ్మాయిని వైద్య పరీక్ష, వైద్యం నిమిత్తం ఆసుపత్రికి పంపారు. కనుక మొదటి ముద్దాయిపైని సెక్షన్ మూడువందల డెభైఆరూ ప్రకారం రెండూ టు నాలుగు ముద్దాయిలపై మూడువందల డెభై ఆరు రెడ్‌విల్ సెక్షన్ ముప్పైనాలుగు ఐపిసి ప్రకారం చార్జిషీటు దాఖలు చేయబడింది — అందరు ముద్దాయిలు ఏడేళ్ళ శిక్షకు తగ్గకుండా జీవిత ఖైదు శిక్ష వరకు పాత్రులు—" పిపీగారు సంక్షిప్తంగా కేసు సంగతులు చెప్పారు.

జడ్జీగారు మౌనంగా విన్నారు—

"ఇందులో సాక్షులూ, సాక్ష్యాధారాలూ గురించి





ముక్క

"నాన్నా! నాన్నా!! ఎప్పుడూ ఇంట్లోంచి కదలనియ్యవు. బయటికి వెళ్ళి కాస్సేపు గోళికాయలు ఆడుకొస్తా నాన్నా!" అన్నాడు ఐదేళ్ళ రాము తండ్రి అప్పారావుతో.

"నోరుమూసుకుని ముందు ముక్క వెయ్యి!" చెప్పాడు అప్పారావు.

—కొమ్మినేని (గుంటూరు)





బాకీ

''నువ్వు మూడు సంవత్సరాల అద్దె బాకీ వున్నావు. వెంటనే ఇల్లు ఖాళీ చెయ్యాలి'' అన్నాడు ఇంటాయన, సుబ్బారావుతో.

''ఎంతమాట! మీ అద్దె ఇవ్వ. కుండా వెళ్ళిపోతే ఏం బాగుంటుం ది చెప్పండి?'' అన్నాడు సుబ్బారావు.

—కొమ్మినేని (గుంటూరు)

కూడా క్లుప్తంగా చెప్పండి'' జడ్జీగారు అడిగారు.

''ఇందులో మొదటి సాక్షి — ఆ అమ్మాయి. దారుణంగా చెరచబడింది. రెండవసాక్షి ఈ దారుణాన్ని ప్రత్యక్షంగా చూసింది. మూడునుంచి ఆరువరకు సాక్షులు ముద్దాయిలను నేర ప్రదేశంలో పట్టుకుని ఆ అమ్మాయిని రక్షించారు. ఏడవసాక్షి పోలీసువారు ఆ అమ్మాయి బట్టలు పరీక్ష నిమిత్తం స్వాధీనపర్చుకోవడం చూశారు. ఎనిమిదవ సాక్షి ఆ అమ్మాయిని పరీక్షించిన లేడీ డాక్టరు. తొమ్మిదవ సాక్షి కేసు దర్యాప్తు చేసి చార్జిషీటు దాఖలు చేసిన పోలీసు ఆఫీసరు — వీరు ముఖ్య సాక్షులు. ఇంక యమ్.ఓ. ఒకటి నుంచి మూడూ, ఆ అమ్మాయి ధరించిన బట్టలు...'' పిపీగారు ఇంకా చెప్పుకుపోతున్నారు. కానీ జడ్జీగారి మనసు వికలమయి పోవటం వల్ల నిలకడ కోల్పోయింది.

''సరే కేసు ఆర్గ్యుమెంట్సుకేగా వుంది. ఛాంబర్‌లోనే వినాలిగా. ఛాంబరులో కల్సుకుందాం'' అంటూ రికార్డు బెంచీ గుమస్తాకు యిచ్చి లేచినుంచుని నమస్కారం చేశారు. అందరూ కూడా లేచి, ప్రతి నమస్కారం చేశారు. జడ్జీగారు ఛాంబర్‌లోకి వెళ్ళారు.

జడ్జీగారి మనసులో ఏదో తెలియని ఆవేదన. బాధ ఎందుకీ సంఘం ఇలా తయారయ్యింది? ఒక అమ్మాయిని నల్గురు మానభంగం చేయటమా?? ఇంత కిరాతకం ఆటవికులలోకూడా లేదే! నాగరికత నింపు కున్న ఈ సమాజంలో ఈ దారుణాలు ఎందుకు జరుగుతున్నాయ్. మనుష్యులలోని మానవత్వం ఏమయింది? ఈ రాక్షసత్వం కిరాతకం — ఎందుకు విజృంభిస్తోంది? సమాధానం లేని ప్రశ్నలు—

అన్యమనస్కంగా లంచ్ చేయడానికి లేచారు. పీక్కుపోయిన మొహం — గాట్లుపడిన బుగ్గలు — చిట్లిపోయిన పెదాలు — పిగిలిపోయిన బట్టలు — జీవితంలో సర్వం పోగొట్టుకొని దీనాతిదీనంగా విలపిస్తూన్న ఓ అమ్మాయి ఆకృతి జడ్జీగారి కళ్ళముందు మెదలసాగింది. ఇంతకీ, జడ్జీగారు ఆ అమ్మాయిని ఇంతవరకూ చూడనే లేదు. అయినా ఆయన ఊహ...!

లంచ్ చేయబుద్ధి కాలేదు. బెల్లుకొట్టి బిళ్ళ బంట్రోతును పిలిచారు—

''ఇందాకటి కేసులోని ముద్దాయిలను, ప్లీడరుగారిని, పిపీని పిలువ్. కేసు విచారణ చేద్దాం—'' నెమ్మదిగా చెప్పారు.

రెండు నిముషాల్లో తిరిగి వచ్చాడు బిళ్ళ బంట్రోతు ''సార్ కేసు లంచ్ తర్వాత పిలుస్తారనుకొని ముద్దాయిలు కాఫీకి వెళ్ళారుట. పిపీగారూ, ప్లీడరుగారు వున్నారు. పిలవ మంటారా?'' బంట్రోతు నమ్రతగాచెప్పి దూరంగా నిలబడ్డాడు.

''ఈ కేసులోని ఆ అమ్మాయి ఈ రోజు కోర్టుకు వచ్చిందా!'' కేసు ఆర్గ్యుమెంట్సుకి వుందిగాబట్టి సాక్షులు సాధారణంగా రారు. అందుకని అనుమానంగా అడిగారు జడ్జీగారు.

''వచ్చింది సార్ — పిపీగారు రమ్మనమని చెప్పారుట'' బంట్రోతు చెప్పాడు.

''సరే పిపీగారనీ ఢిఫెన్సులాయరును రమ్మను. బెంచి గుమస్తాని రికార్డు తెమ్మను'' జడ్జీగారు గౌను వేసుకుంటూ చెప్పారు.

నిముషాల్లో కావలసిన జనం వచ్చారు. అందరూ కూర్చున్నారు.

''ముద్దాయిలూ ఇంకా రాలేదు. వాళ్ళులేకుండా విచారణ చేయకూడదుగా, డిఫెన్సులాయరుగారు ఒప్పుకుంటే తప్ప'' జడ్జీగారు అన్నారు. పిపీగారు ఢిఫెన్సు ప్లీడరుకేసి చూశారు.

''మనం ప్రొసీడ్ అవ్వచ్చుసార్ — ఆర్గ్యుమెంట్సేగా'' డిఫెన్సు లాయరు, అభ్యంతరం లేదన్నాడు.

ఈ కేసులో సాక్ష్యాలని నేను విచారణ చేయలేదు. ఈ కేసు సంగతులు నాకు కొత్త. కాబట్టి ఈ కేసు కాస్త విపులంగానూ, వివరంగానూ చెప్పండి'' అంటూ జడ్జీగారు కాగితం కలం తీసుకున్నారు కేసులోని పాయింట్సు నోట్ చేసుకోడానికి.

పిపీగారు లేచి, ఇందాక చెప్పిన సంగతులే కాస్త విపులంగానూ, వివరంగానూ చెప్పి ''ఇటువంటి సాంఘిక నేరాల పట్ల కోర్టులు కాఠిన్యం వహించకపోతే మానవ మనుగడ దుర్లభం దుస్సహం అవుతుంది. అందుకే మన ప్రభుత్వం చట్టాలని కూడా సవరించింది. ఇటువంటి కేసులో నిందితునికి ఏడు సంవత్సరాలకి తగ్గని కఠిన కారాగార శిక్ష విధించాలి. కోర్టు సంతుష్టిపడితే జీవిత ఖైదుకూడా వేయవచ్చు. కోర్టువారిని శిక్షలో జాలి చూపవ లదని వేడుకుంటున్నా'' పిపీగారు ఆర్గ్యుమెంట్సు చెప్పి కూర్చున్నారు.

డిఫెన్సు లాయర్ లేచారు.

''యువరానర్! ఈ కేసులో నా వాదన వినేముందు తమరు ఈ కేసులోని ముద్దాయిలని, విక్టిమ్ గరల్‌ని చూడాలి. అందుకే ముద్దాయిలు వచ్చింతర్వాత నా ఆర్గ్యు మెంటు చెపుతా'' అన్నారు డిఫెన్సు లాయరు.

జడ్జీగారికి విసుగేసింది ఆ మాటలు వినేసరికి. ఢిఫెన్సు లాయరు ముద్దాయిలు లేకున్నా కేసు వినమంటేనే కదా కేసు వినడం ప్రారంభించింది. ఇప్పుడీ నస ఏమిటీ? జడ్జీగారు ఏదో అందాం అనుకున్నంతలోనే బిళ్ళ బంట్రోతు నెమ్మదిగా చెప్పాడు. ''సార్ ముద్దాయిలు వచ్చారు పిలవమంటారా?'' అని

''లోపలకు రమ్మను—'' జడ్జీగారు అనుమతించారు. గదికి వున్న కెర్టెన్ పక్కకునెట్టబడింది. ముద్దాయిలు నలుగురూ లోపలకు వచ్చారు.

"వీళ్ళేనా ముద్దాయిలు?'' జడ్జీగారు ఆశ్చర్యంగానూ అనుమానంగానూ అడిగారు.

''యస్‌సర్'' బెంచి గుమస్తా సమాధానం చెప్పాడు.


''యువరానర్ మొదటిసాక్షి అయిన ఆ అమ్మాయిని కూడా పిలిపించండి'' డిఫెన్సు లాయరు రిక్వెస్టుచేశారు.

''యస్ పిలువ్...'' జడ్జీగారు ఆర్డరు. రెండునిముషాల్లో ఆ అమ్మాయిని నడిపించుకొని ఓ ఆవిడ లోపలకు వచ్చింది.

ఈసారి జడ్జీగారు అప్రతిభుడయ్యారు. ఏదో షాక్ కళ్ళకి కన్పిస్తూన్నది నమ్మశక్యంగాకుండా వున్నాయ్. ఎవ్వరికీ కన్పించకుండా వెయ్యిగిల్లుకు చూశారు. నొప్పిపుట్టింది. నిజమే... తనకు కన్పిస్తూన్న దృశ్యం నిజమే... ఊహకాదు—

''షల్ ఐ ప్రొసీడ్ యువరానర్'' ఢిఫెన్సులాయర్ గొంతుక జడ్జీగారిని వారి ఆలోచనలో నుంచి బయటకు తెచ్చింది.

''యస్ ప్రొసీడ్...''



డిఫెన్సు లాయరు మొదలుపెట్టారు.

"ఈ కేసులో నేను, ప్రాసిక్యూషన్ వారు చెప్పిన సంఘటనలు కల్పితం, అబద్ధం అని వాదించదలచుకోలేదు. అది నిజమే అయితే దానికి బాధ్యులెవరూ? ఎవరిని ఏ విధంగా శిక్షించాలి"?

తమరు చూశారు వీళ్ళని. ఈ పాప ఎనిమిదేళ్ళు నిండని పసిపిల్ల ఇంకా గౌనులోనే వుంది. ఈ ముద్దాయిలు నిక్కర్లు జుబ్బాలలోనే వున్నారు. అందరూ పదేళ్ళలోపు వారే. ఇంతచిన్న వాళ్ళలో ఈ ప్రవృత్తిఎలా వచ్చింది? ఎందుకు వచ్చింది??

కామవాంఛా! కాదే—

డాక్టరు చెప్పింది వీళ్ళలో ఏ ఒక్కరికి సెక్సు అంటే తెలియదనీ, సెక్సు సామర్థ్యం లేదని. మరి వీళ్ళు ఎందుకు చేశారీపనిని? అదీ ఆలోచించమని కోర్టు వారిని కోరుకుంటున్నా.

పదేళ్ళ పసిపిల్లవాడు ఎనిమిదేళ్ళ పిల్లను మానభంగం చేసాడంటారు ప్రాసిక్యూటర్... చట్ట ప్రకారం ఎనిమిదేళ్ళ పాపకి (మానం) మోడెస్టీ వుండవచ్చు. మూడేళ్ళ పిల్లవాడు ఆమె మోడెస్టీని భంగపర్చవచ్చు. కానీ నా మనవి ఒక్కటే... శారీరకంగానూ మానసికంగానూ ఎదగని ఈ పసిబాలుడు ఈ అఘాయిత్యం చేయగలడా? అస్సలు చేశాడా? అయితే ఎందుకు చేశాడు?? చేస్తే ఒక్కడూ చేశాడా? కాదే — ప్రాసిక్యూషన్ ప్రకారం ముగ్గురు... ముగ్గురు సాయంతో అమానుషంగా ప్రవర్తించాడు. కారణం — నిజంగా కామవాంఛా! శారీరక సుఖం కోసం మా? లేక మానసిక వైపరీత్యమా?— నో—నో—నో అదేదీ కాదు — మరెందుకు చేశారు ఈ ఘోరాన్ని."

డిఫెన్సు లాయరు ఓ క్షణం ఆగారు మరలా మొదలెట్టారు. దీనికి సమాధానం నేనేచెపుతా. కానీ నా మాటల్లో కాదు సాక్షుల సాక్ష్యాలనుంచి వారి మాటల్లోనే చెపుతా.

ఇక్కడ వున్నవారు ముక్కుపచ్చలారని పసిపిల్లలు. వాళ్ళ హృదయాలు మకిలిలేని అద్దాలు. వారి చుట్టూ జరిగే సంఘటనలే వాటిలో ప్రతిఫలిస్తాయి. వారికి చూసినవి చేయాలనే వుత్సకత. చిన్నప్పుడు తల్లీతండ్రీ తప్పవేరే ప్రపంచం తెలియదు. అప్పుడు వాళ్ళకి తల్లీతండ్రిలావుండాలనే తపన కోరిక. అవే వాళ్ళు ఆడుకొనే అమ్మా నాన్నా ఆటలు. విచిత్రంగా వుంటాయ్ అవి. అందులో కబుర్లు వరకే. మాటలు దాటవ్. కానీ రోజులు మారాయ్. జీవన విధానం మారింది. ఎక్కడ చూసినా సెక్స్ ఎక్కడ విన్నా సెక్స్ పసిపిల్లలు తట్టుకోలేని ఓర్చుకోలేని అందుకోలేని ఊహలు ఊహకందని ఆలోచనలు వాటిని ఆచరించా లనే వయసును మించిన పిచ్చి ఆలోచనల సుడిగుండాలు. వాటిలో మునిగిపోతున్న పసిహృదయాలు

పాపసాక్ష్యం చదవిండి యువరానర్. పాప తండ్రి సినిమా హాల్లో గేటుకీపరు. తండ్రికి కేరియరు పట్టుకొని వెళ్ళిన కూతురికి ఆ తండ్రి ఏం ఇవ్వగలడు ఖర్చులేకుండా సినిమా చూపించగలడు. ఏం సినిమా అది 'సత్రంలో రాత్రులు కామరాత్రులు రతిరాత్రులు విరహరాత్రి వగయిరా ఏముంటాయి ఆ సిన్మాలో? ఇప్పుడు వీరు చేశారన్న అకృత్యాలే. భయానకదృశ్యాలు కెమెరా ట్రిక్కులలో మునిషిలో దాక్కున్న రాక్షస ప్రవృత్తులని మేల్కొల్పేవి. వయసులేని చిన్నారి హృదయాలపై పిచ్చిగా ముద్రలు వేసేవి

నేరానికి ముందు రోజు అందరూ సినిమాకి వెళ్ళారు అప్పుడు అడిగింది, సినిమా ఆట ఆడదాం అని. ఆ ఆట ముద్దాయిలకి తెలియదు. పాపే చెప్పింది, ఎలా ఆడాలో నలుగురు ముద్దాయిలూ సరేనన్నారు. అది నిన్నటిసిన్మాలో ఓ దృశ్యం అదే ఆట ఆడుతున్నారు. రెండవ సాక్షి పాప చుట్టం చూసింది. గోలచేసింది.

ఇక్కడ వీళ్ళు చేసింది ఏమిటి? పాపబట్టలు పైకితోసారు. ఒకడు పాపపైన కూర్చున్నాడు. మిగతావారు పాపను పట్టుకున్నారు. అంతే తర్వాత ఏం జరగలేదు. జరగదు కూడా కారణం! ఆపైన ఏం చేయాలో ఎవరికీ తెలియదు ఎందుకంటే ఆపైన ఆ సినిమాలో చూపించలేదు కాబట్టి. అందుకే ఆ ఆట అంతవరకే ఆడుకున్నారు. కనుకే చెప్పండి ఈ పాపలు ఈ అకృత్యం చేశారంటే కారకులు ఎవ్వరూ?

సంఘాన్ని దోచుకోవాలని లక్షలు పెట్టి పచ్చిగా సినిమా తీసిన ప్రొడ్యూసరుదా? డబ్బు కోసం ఒంట్లోని కోణాలని నగ్నంగా కెమెరాకి అందిచ్చిన నటీనటులదా? దాన్ని డబ్బుకోసం ప్రదర్శించిన ఎగ్జిబిటరుదా? లేక దేశంలోని లక్షలాది పసిహృదయాలను కలుషితం చేస్తూన్న ఈ సినిమాలను ప్రోత్సహిస్తున్న ఈ ప్రభుత్వానిదా?

వీటిసన్నిటినీ విస్మరించి పదేళ్ళునిండని పసివాళ్ళకి పదేళ్ళు శిక్షవేయమని నిర్దయగా, గుడ్డి చట్టాలననుసరించి అడుగుతోంది ప్రాసిక్యూషన్. కానీ ఈ శిక్షను సంఘానికి వేయమని కోరాలి. అందుకు వీలులేదు కాబట్టి నిర్ణయం కోర్టు వారికి వదిలి పెడుతున్నా "

డిఫెన్సు లాయరు కూర్చున్నారు

జడ్జీగారు పాపసాక్ష్యం చదివారు. 'సినిమా ఆట' 'సినిమా ఆట' జడ్జీగారు ఎప్పుడు వినని ఆట చూడని ఆట ఆడని ఆట

జడ్జీగారు చాలభారంగా వూపిరిపీల్చారు. జడ్జీగారి చాంబరులో నిశ్శబ్దం ఏలుతోంది. జడ్జీగారు ఆలోచిస్తున్నారు.

ఆ అమ్మాయి ఒప్పుకొని ప్రోత్సహించింది కాబట్టి నేరం కాదంటే?


నో... పదహారేళ్ళ అమ్మాయికి ఒప్పుకొనే మానసిక పరిపక్వత లేదంటూంది చట్టం— కానీ అదేవయస్సు మగపిల్లలకు ఆ మినహాయింపు చట్టం యివ్వదే — అయితే ఈ ముద్దాయిలు నేరం చేశారనాలా? పదేళ్ళ శిక్షవేయాలా?

పోనీ మానభంగం కాలేదనీ మానభంగ ప్రయత్నమేననీ నిర్ణయించి ముద్దాయిలను ప్రథమ తప్పిదంగా క్షమించి వదలి వేస్తే ముద్దాయిలు మరలా సినిమాలు చూడవచ్చు. ఇంతకన్నా పెద్ద నేరాలు చేయవచ్చు.

అందుకని, వాళ్ళు పెద్ద వాళ్ళు అయ్యేవరకు సినిమాలు చూడకూడదని ఆర్డరు వేస్తే—?

అందుకూ చట్టం ఒప్పుకోదే—

ఏంచేయాలి? ఎలా చేయాలి? వందలాది తీర్పులు యిచ్చిన జడ్జీగారికి ఈ కేసు చాలా గడ్డుగా తయారయి కూర్చుంది తీర్పుకోసం వాయిదా వేశారు. ✱



గడ్డం

"పొద్దున్నే లేవగానే గడ్డం గీసేసుకుంటే పదేళ్ళు చిన్నవాడిలా అయిపోయినట్లుంటుంది నాకు!" అన్నాడు సుందరం.

"అలా అయితే రాత్రి పడుకోబోయే ముందే గడ్డం గీసుకుంటూ ఉండండి!" చెప్పింది భార్య లక్ష్మి.

—కొమ్మినేని (గుంటూరు)

